

ప్రసాద్ నిర్మాణాలకు శ్రీకారం

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో మరో కీలక అంకానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీకారం చుట్టారు.


8లో



ఉత్తరకంచి బ్యాంక్ దొంగల పట్టివేత

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి స్టేట్‌బ్యాంక్‌లో ఫిబ్రవరి 7న జరిగిన చోరీకి సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు కాకినాడ ఎస్పీ గురువారం తెలిపారు.

8,970 క్యూసెక్కుల విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు గురువారం 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,650, మధ్య డెల్టాకు 1,720, పశ్చిమ డెల్టాకు 4,600 క్యూసెక్కుల నీరు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.40 అడుగులుగా ఉంది.

న్యూస్‌రీల్

పోర్టిఫైడ్ బియ్యం మేలు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సుమిత్ రాజ్

సామర్లకోట: పోర్టిఫైడ్ బియ్యంతో అనేక ప్రయోజనాలున్నాయని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) డిపో మేనేజర్ సుమిత్ రాజ్ అన్నారు. మండలంలోని హుస్సేన్‌పురంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నీటిలో ఈ బియ్యం తేలిపోవడంతో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహకు ప్రజలు గురవుతున్నారన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రభుత్వం ఈ బియ్యం అందజేస్తోందని తెలిపారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ఈ బియ్యం ఎంతో మేలు చేస్తాయన్నారు. శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌సీఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కార్యాచరణతో మత్తు వదిలిద్దాం



సమావేశంలో చర్చిస్తున్న ఎస్పీలు సతీష్‌కుమార్, రాజశేఖరన్

కాకినాడ క్రైం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కార్యాచరణతో అక్రమ మద్యం రవాణాను నిలువరించాలని యానాం, కాకినాడ జిల్లాల ఎస్పీలు రాజశేఖరన్, సతీష్‌కుమార్ సంయుక్తంగా తీర్మానించారు. ఈ మేరకు ఇద్దరు అధికారులూ తమ బృందాలతో కలిసి స్థానిక ఎస్పీ కార్యాలయంలో గురువారం సమావేశమయ్యారు. మద్యంతో పాటు, నగదు, మాదక ద్రవ్యాల తరలింపును నిలువరించనున్నట్లు తెలిపారు. కోరంగి, యానాం పోలీస్ స్టేషన్ల పరిధిలోని చిన్న రోడ్లలో ఉన్న చెక్‌పోస్టులకు అదనంగా మరిన్ని చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, పటిష్టమైన సమాచార వ్యవస్థను నెలకొల్పాలని నిర్ణయించారు. తద్వారా అక్రమ రవాణా నిలువరించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో కాకినాడ ఎస్ఈబీ అదనపు ఎస్పీ శ్రీలక్ష్మి, డీఎస్పీ హనుమంతరావు పాల్గొన్నారు.

12న జాబ్‌ఫెస్ట్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ఈ నెల 12న జాబ్ ఫెస్ట్–2024 నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ కె.రామచంద్రయ్య తెలిపారు. కళాశాలలో గురువారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు, జేకేసీ కో ఆర్డినేటర్లు, జేకేసీ కమిటీ సభ్యులు జాబ్ ఫెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ, ఈ ఫెస్ట్‌లో 25కు పైగా కంపెనీలు పాల్గొంటాయని, 500 పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తాయని పేర్కొన్నారు.

ఆమెకు అగ్రాసనం



- మహిళా సాధికారతకే అగ్రతాంబూలం
- సర్పంచ్ నుంచి మంత్రి పదవి వరకూ మహిళలకు ప్రాతినిధ్యం
- సంక్షేమ పథకాల అమలులోనూ వారికే ప్రాధాన్యం



మానవాళిలో సగం మాత్రమే కాదు.. అభివృద్ధిలోనూ అంతకు మించిన పాత్రను మహిళలు పోషిస్తున్నారు. మహిళల అభ్యున్నతే ఏ సమాజం ప్రగతికైనా కీలకమైన కొలమానం. దీనిని దృష్టిలో ఉంచుకునే 2019లో అధికారం చేపట్టిన నాటి నుంచీ మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ సాధికారతలపై దేశంలోని మరే ప్రభుత్వమూ పెట్టనంతగా మన ప్రభుత్వం దృష్టి పెట్టింది. జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ వంటి పథకాలతో గర్భస్థ శిశువు నుంచి పండు ముదుసలి వరకూ ప్రతి మహిళపై అభిమానం చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మాదే. దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లతో ఆడబిడ్డల రక్షణలో అందరి కంటే మిన్నగా అడుగులు ముందుకేశాం. 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ ఆంధ్రప్రదేశ్‌లోనే అవతరించేలా నిర్ణయాలు తీసుకున్నాం.

– సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సాక్షి ప్రతినిధి, కాకినాడ: వైఎస్సార్ సీపీ సుపరిపాలన మహిళా సాధికారితకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. రాజకీయ, ఆర్థిక, సామాజిక తదితర రంగాల్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించి, వారు స్వావలంబన సాధించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేసి, విభిన్న, వినూత్న పథకాలతో వారి ఆర్థిక ఉన్నతికి తోడుగా నిలిచారు. గ్రామ సర్పంచ్ నుంచి అత్యంత కీలకమైన హోం మంత్రి వరకూ ఉన్నత పదవులతో తగిన గుర్తింపునిచ్చారు.

పెద్ద పీట వేశారిలా..

- నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల పట్టాలు మహిళల పేరిట ఇవ్వడమే కాకుండా, వారి పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్నారు. తద్వారా పైసా ఖర్చు లేకుండా రూ.5 లక్షల నుంచి రూ.12 లక్షల ఆస్తి సమకూరుస్తున్నారు. ఇలా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 2.50 లక్షల ఇళ్లకు మహిళలను యజమానులను చేశారు.
- జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం తదితర పథకాల లబ్ధి నేరుగా మహిళలకే అందించారు. ఆయా పథకాల లబ్ధిని నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకే జమ చేసి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందించారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు చిరు వ్యాపారాలతో రాణిస్తున్నారు.

రాజకీయంగా..

రాజకీయంగా కూడా మహిళలకు సీఎం వైఎస్ జగన్ అగ్రాసనం వేశారు. నామినేటెడ్ సహా అన్ని పదవుల్లోనూ వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించారు.

- **కాకినాడ, అమలాపురం ఎంపీలుగా వంగా గీత, చింతా అనురాధ, రాష్ట్ర హోం మంత్రిగా తానేటి వనితకు అవకాశం కల్పించారు.**
- కాకినాడ నగరంలోని మత్స్యకారుల్లో వాడబలిజ సామాజికవర్గం నుంచి తొలిసారిగా కర్రి పద్మశ్రీని శాసన మండలికి పంపించారు.
- కాకినాడ, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థల చైర్‌పర్సన్లుగా రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మేడపాటి షర్మిలారెడ్డిని నియమించారు. ఈ పదవీ కాలం ముగిసిన అనంతరం షర్మిలారెడ్డిని అత్యంత కీలకమైన ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు.
- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చరిత్రలోనే తొలిసారిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పదవిని మహిళకు కేటాయించారు. మండపేట నియోజకవర్గానికి చెందిన దూలం పద్మకు ఈ పదవిని అప్పగించారు.
- **అయ్యరక, ఎస్సీ, దేవతెలకుల, దృశ్యకళల అకాడమీ వంటి రాష్ట్ర స్థాయి చైర్‌పర్సన్ పదవులను ఆవాల రాజశ్వరి, పెదపాటి అమ్మాజీ, సంకిస భవానీప్రియ, కుడుపూడి సత్యశైలజలకు కేటాయించారు.**
- **ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో** మున్సిపల్ చైర్‌పర్సన్లుగా మహిళలకు అవకాశాలు లభించాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, కాకినాడ నగర మేయర్‌గా సుంకర శివప్రసన్న, అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రెడ్డి సత్య నాగేంద్రమణి, తుని, మండపేట, సామర్లకోట, పెద్దాపురం, కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్లుగా ఏలూరి సుధారాణి, పతివాడ దుర్గారాణి, గంగిరెడ్డి అరుణ, బొడ్డు తులసీ మంగతాయారు, బావన రత్నకుమారి వంటి వారికి అవకాశాలు అందించారు. వారందరూ రాజకీయాల్లో రాణిస్తున్నారు. జయశ్రీని మహిళా కమిషన్ సభ్యురాలిగా, జమ్మలమడక నాగమణిని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు.

ఆర్థిక స్వావలంబనకు నాంది



గడచిన ఐదేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక పథకాలతో మహిళలు అన్ని రంగాల్లోనూ ఆర్థిక స్వావలంబన సాధించారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని రీతిలో మన రాష్ట్రంలో మహిళలకు రాజకీయంగా కీలక హోదాలు కల్పించి, వారి ఉన్నతికి సీఎం జగన్ కృషి చేశారు. అందుకే ఈ రోజు అన్ని రంగాల్లోనూ ఇక్కడి మహిళలు ముందున్నారని అనేక సంస్థలు తమ నివేదికల్లో స్పష్టం చేస్తున్నాయి.

– వంగా గీత, ఎంపీ, కాకినాడ

మహిళలకు సమాన హోదా



ఈ ప్రభుత్వంలో మహిళలను మహరాణుల్ని చేశారు. పురుషాధిక్య సమాజంలో మహిళలు ఈ రోజు వారితో సమాన హోదాల్లో ఉన్నారంటే మహిళా సాధికారితకు సీఎం జగన్ తీసుకున్న చొరవే కారణం. సంక్షేమ పథకాల లబ్ధిని మహిళలకు అందించడంతో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు కల్పించడంతో మహిళలు ఎవ్వరి పైనా ఆధార పడకుండా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

– రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, చైర్‌పర్సన్, కాకినాడ నగరాభివృద్ధి సంస్థ

అక్కచెల్లెమ్మలకు పెద్దపీట



సీఎం జగన్ మహిళలకు పెద్దపీట వేశారు. అన్ని సామాజిక వర్గాల నుంచీ పార్టీలో మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఆయనదే. అన్నింటా అక్కాచెల్లెమ్మలకు పూర్తి భరోసా ఇస్తూ.. ఒక అన్నగా నిత్యం రక్షణగా ఉండడానికి దిశ వంటి వినూత్న చట్టాన్ని తీసుకువచ్చారు.

– జమ్మలమడక నాగమణి, డైరెక్టర్, ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, కాకినాడ

మహిళలకు సముచిత గౌరవం



ఆకాశంలో సగం.. అవనిలో సగం అని చెప్పే సమాజంలో రాజ్యాధికారంలో కూడా మహిళలకు సగ భాగం ఇచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్. సామాన్య మత్స్యకార కుటుంబానికి చెందిన నేను చట్టసభలో అడుగు పెట్టగలిగానంటే అది ముఖ్యమంత్రి అందించిన అవకాశమే.

– కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్సీ, కాకినాడ

అన్ని రంగాల్లోనూ గుర్తింపు



నాకు రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ పదవి ఇచ్చి అయ్యరకల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించే అవకాశాన్ని సీఎం జగన్ కల్పించారు. బీసీల్లోని అన్ని కులాలకూ 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటిలో 60 శాతం మహిళలకు కేటాయించారు.

– ఆవాల రాజేశ్వరి, చైర్‌పర్సన్, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్, సామర్లకోట

వైఎస్ కుటుంబం చలవతో..



నాడు పట్టుమని పది మంది నా వెంట లేరు. ఇప్పుడు వేల మంది జన బలం ఉంది. మహిళలను గుర్తించి సముచిత ప్రాధాన్యం కల్పించినది వైఎస్ కుటుంబమే. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కోటనందూరు జెడ్పీటీసీగా ఎన్నికయ్యాను. అప్పటి వరకూ నేను ఎవరో ప్రజలకు తెలియదు. గ్రామ స్థాయి నుంచి నన్ను రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్లిన ఘనత సీఎం జగన్‌దే.

– పెదపాటి అమ్మాజీ, చైర్‌పర్సన్, ఏపీ మాల కార్పొరేషన్

సున్నితమైన అభిప్రాయాన్ని ఎల్లో మీడియా వక్రీకరించింది

- వైఎస్సార్ సీపీతోనే నా ప్రయాణం
- ఏపీపీఎస్సీ సభ్యుడు సోనీవుడ్



విలేకర్లతో మాట్లాడుతున్న సోనీవుడ్

తుని రూరల్: దళితులపట్ల అనుసరించాల్సిన విధానాలపై సున్నతంగా మాట్లాడితే ఎల్లో మీడియా వక్రీకరించిందని ఏపీపీఎస్సీ సభ్యుడు, నాసా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సోనీవుడ్ అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం శివారు జ్యోతినగర్‌లోని తన నివాసం వద్ద గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దళితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతోందని, కొన్నిచోట్ల జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించి, మనోభావాలను గౌరవించాలని సోషల్ మీడియాలో వ్యక్తం చేసిన సున్నితమైన అంశాన్ని ఎల్లో మీడియా వక్రీకరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులంతా వైఎస్సార్ సీపీ పక్షానే ఉన్నారన్నారు. సున్నిత అంశాలపై ఎల్లో మీడియా అగ్నికి ఆజ్యం పోసేందుకు ప్రయత్నించిందన్నారు. తమ కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా నిలిచిందన్నారు. అటువంటి పార్టీ నుంచి బయటకు వెళ్లి అన్యాయం చేసిన టీడీపీలో చేరుతానంటూ తప్పుడు కథనాలు రాశారన్నారు. వైఎస్సార్ సీపీలో ప్రజాస్వామ్యం ఉండటంతన నా అభిప్రాయాన్ని సున్నితంగా వెల్లడించానని, అది వ్యతిరేక భావం కాదని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా తన తల్లిదండ్రులు నాసా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవలు అందించారన్నారు. వాటి కొనసాగింపుగానే తాను దళితులు, పేదల పక్షాన కొనసాగుతున్నానని వివరించారు. 500 గ్రామాల్లో రూ.200 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జీవితాంతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంతోనే తన ప్రయాణం కొనసాగిస్తామన్నారు. సున్నితమైన అంశాలను ఎల్లో మీడియా వక్రీకరించినంత మాత్రాన వైఎస్సార్ సీపీకి, దళితులకు, పేదలకు నష్టం జరగదని తాను భావిస్తున్నట్టు చెప్పారు.

ఆకట్టుకున్న మాక్ డ్రిల్

కాకినాడ రూరల్: పరిశ్రమల్లో ఊహించని విధంగా ఏవైనా విపత్తులు ఎదురైతే వాటిని సమర్థంగా ఎదుర్కొని ప్రజలు ప్రాణాలు, విలువైన ఆస్తులను ఏవిధంగా కాపాడుతారనే అంశంపై కేంద్ర, రాష్ట్ర, జిల్లా విపత్తుల నియంత్రణ సంస్థలు గురువారం మాక్ డ్రిల్ నిర్వహించాయి. ముఖ్యంగా రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ స్పందన, సంసిద్ధతలపై చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కాకినాడ రూరల్ సూర్యారావుపేట లైట్ హౌస్ వద్ద ఎస్‌సీఎస్ ఇండస్ట్రీస్‌లో పెట్రోల్ ట్యాంకుల వద్ద మోటారు స్పిరిట్ ఓవర్ ఫ్లో ద్వారా ప్రమాదం జరిగి, వ్యాపించే మంటలను నియంత్రించడం.. సామర్లకోట మండలం పనసపాడు వద్ద దేవీ ఫిషరీస్ రొయ్యల శుద్ధి పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీకేజీ విపత్తును ఎదుర్కొనడంపై ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. విపత్తుల నియంత్రణ చర్యల్లో భాగంగా రెండు పరిశ్రమల వద్ద సమీప ప్రజలను తరలించడం, కార్మికులు, ఉద్యోగులను కాపాడటం, గాయపడిన వారికి వైద్య సేవలు, అంబులెన్స్‌లో తరలించడం వంటి అంశాలను ప్రదర్శించారు. అనంతరం అచ్చంపేట జంక్షన్ వద్ద డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, పరిశ్రమల్లో రసాయనిక ప్రమాదాలు జరిగినప్పుడు విపత్తు నియంత్రణపై యంత్రాంగంలో తక్షణ స్పందన, సంసిద్ధత పెంపొందించేందుకు ఈ మాక్ డ్రిల్ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ కమాండెంట్ కట్టా సాంబయ్య, సామర్లకోట తహసీల్దార్ ఏడీ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి సురేంద్ర ఆనంద్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి నరసింహనాయక్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సందీప్ రెడ్డి, చలం, ఎస్‌సీఎస్ పరిశ్రమ మురళి, దేవీ ఫిషరీస్ ప్రతినిధి రంగా తదితరులు పాల్గొన్నారు.



మాక్‌డ్రిల్‌లో భాగంగా కార్మికులను, స్థానిక ప్రజలను అప్రమత్తం చేస్తున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ



పెట్రోల్ ట్యాంక్‌ల వద్ద వాటర్ క్యానన్లతో నియంత్రణ చర్యలు

‘చేయూత’ అందించారు

- మహిళా దినోత్సవ వేళ జగనన్న కానుక
- వైఎస్సార్ చేయూత ద్వారా రూ.190.80 కోట్ల లబ్ధి
- నాలుగో విడతలో 1,01,759 మంది మహిళలకు మేలు



లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూత పథకం నాలుగో విడత నిధులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుకగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేశారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో బటన్ నొక్కి ఈ నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లాకు చెందిన లబ్ధిదారులు కలసి కలెక్టరేట్ నుంచి తిలకించారు. ముఖ్యమంత్రి ప్రసంగించి, బటన్ నొక్కిన అనంతరం వైఎస్సార్ చేయూత పథకం నాలుగో విడతగా జిల్లాలోని 1,01,759 మంది స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.190.80 కోట్ల ఆర్థిక సహాయం నమూనా చెక్కును లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ, మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలను వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో జిల్లా డీఆర్‌డీఏ, మెప్మా విభాగాలు దేశంలోనే స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 4 మహిళా మార్టులు లాభాల బాటలో పయనిస్తున్నాయన్నారు. మహిళల ఆధ్వర్యంలో వస్త్ర యూనిట్ విజయపథంలో నడుస్తోందన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రసంగిస్తూ ఆకాశంలో సగభాగమైన మహిళలు అవకాశాల్లోనూ సగభాగం అందుకోవాలని, అప్పుడు ప్రతి రోజూ మహిళా దినోత్సవం అవుతుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాల్లో విజయాలు సాధించిన జిల్లాలోని పలువురు స్వయం సహాయక సంఘాల మహిళల విజయగాథలతో డీఆర్‌డీఏ ప్రచురించిన ‘స్వయం సహాయక సంఘం మహిళలు–నేటి తరం మహిళా పారిశ్రామికవేత్తలు’ పుస్తకాన్ని కలెక్టర్ కృతికా శుక్లా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు శ్రీరమణి, బి.ప్రియంవద, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

‘చేయూత’తో కొత్త వెలుగులు



నా భర్త కూలితోనే కుటుంబమంతా ఆధారపడి జీవించేవాళ్లం. చాలీచాలని ఆదాయంతో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న చేయూత పథకం కోసం వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. ఇప్పటి వరకూ వరుసగా మూడుసార్లు ఆర్థిక సహాయం అందుకున్నాను. డ్వాక్రా గ్రూపు ద్వారా స్త్రీనిధి రుణాన్ని లింక్ చేసి రూ.లక్ష రుణం మంజూరు చేయడంతో పాడి పరిశ్రమ ప్రారంభించాను. పెరిగిన ఆదాయంతో మా కుటుంబం ఎంతో సంతోషంగా జీవిస్తోంది. మా జీవితాలను నిలబెట్టిన ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

– చింతల సూర్యకాంతం, సర్పవరం, కాకినాడ రూరల్ మండలం

ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దారు



సంక్షేమ పథకాల అమలులో అత్యధిక భాగస్వామ్యం కల్పించి, మహిళలను ఆర్థిక శక్తిగా నిలిపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుంది. వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ, డ్వాక్రా రుణమాఫీ, కుమార్తెకు విద్యా దీవెన, దివ్యాంగుడైన కుమారునికి వికలాంగ పెన్షన్ వంటి పథకాల ద్వారా మా కుటుంబానికి మేలు జరిగింది. ఇంతలా అండగా నిలిచిన ప్రభుత్వాన్ని గతంలో చూడలేదు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారంతో ఇంటి వద్దనే వస్త్రవ్యాపారం చేసుకుంటూ ఆనందంగా జీవనం సాగిస్తున్నాను.

– యమ్మళ్ల సుబ్బలక్ష్మి, 26వ వార్డు, కాకినాడ



క్లుప్తంగా

'నన్నయ' వర్సిటీలో స్పానిష్ అధ్యాపకురాలి నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీలో ఫారన్ లాంగ్వేజ్ కోర్సు స్పానిష్‌ను బోధించేందుకు అధ్యాపకురాలిగా శివానీని నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వీసీ ఆచార్య కె.పద్మరాజు గురువారం ఆమెకు అందజేశారు. ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషలలో స్పానిష్ ఒకటని, దీనిపై పట్టు సాధించవలసిన అవసరం ఎంతో ఉందని వీసీ పేర్కొన్నారు. ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ విభాగంలో ఫారిన్ లాంగ్వేజ్ కోర్సును ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే స్పానిష్ సర్టిఫికెట్ కోర్సును అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ప్రసాద్ నిర్మాణాలకు శ్రీకారం

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీ గీత, ఎమ్మెల్యే పర్వత

అన్నవరం: శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో మరో కీలక అంకానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీకారం చుట్టారు. పిలిగ్రిమేజ్ రీజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్ అగ్మంటేషన్ డ్రైవ్ ('ప్రసాద్ ') స్కీం కింద దేశవ్యాప్తంగా రూ.6,400 కోట్లతో 53 ప్రాజెక్టులను ఏక కాలంలో ప్రధాని మోదీ గురువారం జమ్ము కాశ్మీర్ రాజధాని శ్రీ నగర్ నుంచి వర్చ్యువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. వాటిలో సత్యనారాయణస్వామి దేవస్థానానికి 'ప్రసాద్ ' స్కీం కింద మంజూరు చేసిన రూ.20.06 కోట్లతో చేపట్టనున్న నిర్మాణ పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తూ ఆలయ పర్యాటక అభివృద్ధికి 'ప్రసాద్ ' స్కీం తోడ్పడుతుందని తెలిపారు. ప్రసాద్ స్కీం శిలాఫలకాన్ని కాకినాడ ఎంపీ వంగా గీత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ ఆవిష్కరించారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఎండీ, అరవేటి లక్ష్మీ మల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఐవీ రోహిత్, ఏసీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ గీత, ఎమ్మెల్యే పర్వత, ఏపీటీడీసీ ఎండీ మల్‌రెడ్డి, చైర్మన్ రోహిత్, ఈఓ రామచంద్రమోహన్



ప్రసాద్ నిధులతో నిర్మించనున్న క్యూ కాంప్లెక్స్ నమూనా

మరిన్ని 'ప్రసాద్' నిధులకు ప్రయత్నం

రూ.92 కోట్లతో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందచేయగా రూ.54 కోట్లకు డీపీఆర్ కూడా అయింది. మిగిలిన రూ.34 కోట్లు రాబట్టేందుకు ప్రయత్నం చేస్తానని ఎంపీ గీత తెలిపారు. నెల రోజుల వ్యవధిలోనే టెండర్లు పిలిచి, ఖరారు చేసి పనులు పూర్తి చేయాలని టూరిజం అధికారులను కోరామని ఈఓ కే రామచంద్రమోహన్ చెప్పారు.

ప్రసాద్ నిర్మాణాల వివరాలు

రూ.11,50,68,000 అంచనా విలువతో రెండంతస్తుల్లో అన్నదానం భవనం, రూ. 05,94,86,000 అంచనా వ్యయంతో భక్తుల క్యూ కాంప్లెక్స్, రూ.61,85,000 అంచనా విలువతో భక్తుల టాయిలెట్ బ్లాక్, రూ.1,02,57,000 అంచనా వ్యయంతో ఎలక్ట్రానిక్ కార్లు నాలుగు, చార్జింగ్ స్టేషన్లు రెండు నిర్మించనున్నారు.

గురుకులాల ఎంట్రన్స్‌కు ఏర్పాట్లు

- ఈ నెల 10న ప్రవేశ పరీక్ష
- 20 కేంద్రాల్లో రాయనున్న 6,845 మంది

రాయవరం/బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పేద, మధ్య తరగతి, అల్పాదాయ వర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి ఈ నెల 10న పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో ఐదవ తరగతికి 1,600 సీట్లకు 3,164 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి 1,722 సీట్లకు గాను 3,681 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి ఇదీ..

తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 21 గురుకులాలున్నాయి. అనపర్తి మండలంలోని కొత్తూరు జూనియర్ కళాశాల మినహా మిగిలిన 20 గురుకులాల్లో ఐదవ తరగతికి 80 సీట్లు వంతున 1,600, తుని మండలం లోవకొత్తూరులోని ఉన్న పాఠశాల మినహా మిగిలిన 20 జూనియర్ కళాశాలల్లో 1,600 సీట్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాలికలకు 16, బాలురకు 05 గురుకుల పాఠశాలలున్నాయి. కాకినాడ జిల్లాలో తొమ్మిది, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఆరు వంతున గురుకుల పాఠశాలలున్నాయి. ఐదవ తరగతిలో ప్రవేశానికి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న గురుకులాలకు 400 సీట్లకు 1,119 మంది, కాకినాడ జిల్లాలో 720 సీట్లకు 1,554 మంది, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 480 సీట్లకు 491 మంది పోటీ పడుతున్నారు. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గురుకుల జూనియర్ కళాశాలల్లో 520 సీట్లకు 1,359 మంది, కాకినాడ జిల్లాలో 720 సీట్లకు 1,600 మంది, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 480 సీట్లకు 722 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే హాల్ టిక్కెట్లు ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. హాల్ టికెట్‌లో ఉన్న కేంద్రంలో మాత్రమే పరీక్ష రాసేందుకు అనుమతినిస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 20 గురుకుల పాఠశాలల్లో పరీక్ష నిర్వహించనున్నారు.

సదుపాయాలు కల్పించాం



గురుకుల పాఠశాలల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా మౌలిక సదుపాయాలను కల్పించాం. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా పరీక్షరాసే విద్యార్థులు మాస్క్ ధరించి రావాలి. సెల్‌ఫోన్‌తో సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

– పి.ఉమాదేవి, ఇన్‌చార్జి జిల్లా కోఆర్డినేటర్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, కాకినాడ

ఉత్తరకంచి బ్యాంక్ దొంగల పట్టివేత

- రూ1.46 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం
- ఎస్పీ సతీష్‌కుమార్

కాకినాడ క్రైం: ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన స్టేట్‌బ్యాంక్‌లో జరిగిన చోరీకి సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ చోరీకి పాల్పడింది ఏడుగురు దొంగలు. మహారాష్ట్రకు చెందిన అక్షయ్ గజానన్, వైభవ్ నారాయణ్‌రావు, హరీష్ మిలింద్ గైక్వాడ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన దస్వీర్ సహా మరో ముగ్గురు ఈ నేరానికి పాల్పడ్డారు.

గూగుల్ మ్యాప్‌లో వెదికి..

గూగుల్ మ్యాప్‌లో ఉత్తరకంచి స్టేట్‌బ్యాంక్‌ను గుర్తించి దొంగతనానికి వ్యూహరచన చేశారు. మండపేటలో దుప్పట్లు అమ్మే వ్యక్తులుగా కాలు మోపారు. కొన్నాళ్లు స్థానికంగా దుప్పట్లు విక్రయిస్తూ లాడ్జిలో నివసించారు. ఈ లోపు మండపేట బ్యాంకుపైనా కన్ను పడింది. అయితే కట్టుదిట్టమైన భద్రతా చర్యల వల్ల వెనక్కి తగ్గి గూగుల్ మ్యాప్‌లో గుర్తించిన ఉత్తర కంచి బ్రాంచ్‌కే ఫిక్స్ అయ్యారు. మండపేటలో ఉంటూనే ఉత్తర కంచి బ్యాంకు చుట్టూ తిరుగుతూ కొన్ని రోజుల పాటు రెక్కీ నిర్వహించారు. తమ ముఖాలు గుర్తు పట్టకుండా మారు వేషాల్లో కూడా తిరిగారు. సామర్లకోటలో కొంతమందితో పరిచయాలు పెంచుకున్నారు. ఓ ఇల్లు అద్దెకు తీసుకున్నారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

చోరీ చేశారిలా..

ఏడుగురు కలిసి తమ సొంత కారులో ఉత్తర కంచి శివారుకు ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో చేరుకున్నారు. శ్మశానం వద్ద ఆరుగురు దిగిపోయి, వాహనం నడిపిన హరీష్‌ను కారు తీసుకు వెళ్లిపొమ్మని చెప్పారు. పని పూర్తయ్యాక చెబుతాం రావాలని సూచించారు. పొలాల మీదుగా బ్యాంకు వెనుక భాగానికి చేరుకున్నారు. అప్పటికే తెచ్చుకున్న పరికరాలతో కిటికీని తొలగించి లోపలికి చేరారు. అలారం, సీసీ కెమెరాల వైర్లను కత్తిరించారు. స్ట్రాంగ్ రూం తాళాలు గ్యాస్ కట్టర్ సాయంతో కత్తిరించారు. నాలుగు లాకర్లలో రెండు తెరిచారు. అందులో ఉన్న రూ.27.34 లక్షల నగదుతో పాటు రూ.1.19 కోట్ల విలువైన 3.28 కిలోల బంగారాన్ని తమతో తెచ్చుకున్న సంచుల్లోకి నింపుకున్నారు. వచ్చిన మార్గం గుండానే మెయిన్‌రోడ్డు వరకు వెళ్లి అప్పటికే కారుతో ఎదురుచూస్తున్న హరీష్‌తో కలిసి అద్దెకు ఉంటున్న ఇంటికి వెళ్లారు.

నలుగురు కారులో... ముగ్గురు ట్రైన్‌లో...

నగదు, నగలు దోచేసి వెళుతూ బ్యాంకు నుంచి క్యాష్ కౌంటింగ్ మెషీన్, ఎలక్ట్రానిక్ కాటాలను కూడా దొంగిలించారు. వాటి సాయంతో డబ్బు లెక్కించి, బంగారం తూచి తెల్లవారుఝామున 4 గంటల సమయంలో పంపకాలు పూర్తయిన తర్వాత నలుగురు కారులో మహారాష్ట్రకు, ముగ్గురు రైలులో ఉత్తరప్రదేశ్‌కు బయల్దేరారు.

నిందితులంతా 25 ఏళ్ల లోపు వారే..

నిందితుల్లో నలుగురు పట్టుబడగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు. నిందితులంతా పాతికేళ్ల లోపు వారేనని, వీరి నేర చరిత్ర తెలుసుకునేందుకు వివిధ రాష్ట్ర పోలీసులతో సంప్రదింపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో కేసు నమోదైనట్టు ఎస్పీ తెలిపారు. పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి సారథ్యంలో ట్రైనీ ఐపీఎస్ నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో ట్రైనీ డీఎస్పీ సాయిఈశ్వర్, సీఐలు శేఖర్‌బాబు, అంకబాబు, చిట్టిబాబు, చైతన్యకృష్ణ, సురేష్, నాగేశ్వర్‌నాయక్, కృష్ణ భగవాన్, మూర్తి, శ్రీనివాస్, ఇతర పోలీస్ బృందాలతో పాటు ఐటీ కోర్ కీలకంగా వ్యవహరించిందని అన్నారు. పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

ఏప్రిల్ 22న సత్యదేవుని నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

అన్నవరం: వీర వేంకట సత్యనారాయణస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 22వ తేదీన నూతన 'బంగారు ' ధ్వజ స్తంభ ప్రతిష్ఠ నిర్వహించాలని ధర్మకర్తల మండలి తీర్మానించింది. చైర్మన్ ఐవీ రోహిత్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం గురువారం సాయంత్రం జరిగింది. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ప్రతీ ఆదివారం ఉదయం పది గంటలకు ఆలయ ప్రాకారంలో సత్యదేవుడు, అమ్మవారిని నూతన రథంపై మూడు సార్లు ఊరేగించాలని, ఈ ఊరేగింపు ఆర్జిత సేవలో పాల్గొనేందుకు రూ.2,500 టికెట్ నిర్ణయించారు. ఒక టికెట్‌పై నలుగురిని అనుమతిస్తారు. వారికి కండువా, జాకెట్టుముక్క, ప్రసాదం అందజేస్తారు. దేవస్థానం ఈఓ కె.రామచంద్రమోహన్ సమావేశంలో పాల్గొన్నారు.

దాత సహకారంతో బంగారు ధ్వజస్తంభం ప్రతిష్ఠ

నెల్లూరుకు చెందిన దాత రూ.3.5 కోట్లతో దేవస్థానంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠించి దానికి స్వర్ణ రేకు తాపడం చేసేందుకు ముందుకు వచ్చిన విషయం విదితమే. ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 22వ తేదీ ఉదయం 10-45 గంటలకు ప్రతిష్ఠ నిర్వహిస్తారు.

ఇతర తీర్మానాలు

- సత్యదేవుని ఆలయ చరిత్ర, పూజలు, విశిష్టత గురించి భక్తులకు తెలియచేసేందుకు రూ.మూడు లక్షలతో కాకినాడకు చెందిన ఆదిరాజ్ సినీ క్రియేషన్స్ అధినేత కార్తిక ఆదిరాజ్‌తో డాక్యుమెంటరీ చిత్రీకరణ
- రూ.లక్షకు మించి విరాళాలు సమర్పించిన దాతలకు అందచేసేందుకు డిజిటల్ ఐడెంటిటీ కార్డుల తయారీకి మూడేళ్ల కాలపరిమితికి టెండర్ పిలవాలని నిర్ణయం
- రత్నగిరి పై ఘాట్ రోడ్ నుంచి వనదుర్గ గుడి వరకు నిర్మించిన రోడ్డుపై గోతులు మట్టితో పూడ్చి గాబియన్ వాల్ నిర్మించేందుకు రూ.34 లక్షలతో సవరించిన అంచనాలకు ఆమోదం
- మే 18 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న సత్యదేవుని వార్షిక కల్యాణ మహోత్సవాలకు వివిధ పనుల నిర్వహణకు పిలిచిన టెండర్లకు ఆమోదం

మొబైల్ ఫోన్‌ల ద్వారా వేదసార రత్నావళి ప్రచారం

దేవస్థానం ముద్రించిన వేదసార రత్నావళి రెండు పుస్తకాలలో గల విషయాలను రికార్డు చేసి భక్తులకు ఉచితంగా మొబైల్ ఫోన్‌ల ద్వారా వినిపించేందుకు విశ్రాంత సెక్రటరీ టూ డీజీపీ రాజ్‌కుమార్ కనగాలకు అనుమతి

శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానము
అన్నవరం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -533406
'ఈ - ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండరు నోటీసు నెం. ఎ2/481669/2024 తేది: 06/03/2024

శ్రీ స్వామి వారి దేవస్థానము నందు ఈ క్రింది పనులు కొరకు ఈ - టెండర్ కోరబడుచున్నది 1) శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణమునకు, కొండకొండ తాత్కాలిక విద్యుత్ అలంకరణ పనులు 2) 30 వి.ఐ.పి సత్రం తీసివేయబడిన స్థలములో అనగా పశ్చిమ రాజగోపురం వైపు, పశ్చిమ మరియు దక్షిణ వైపు రిటైనింగ్ వాల్ నిర్మాణము పనులు 3) ఆదిశంకర మార్గ్ B.T. రోడ్డు ప్రక్కన గల డ్రైన్ మరియు కొండకు మధ్య మట్టి ఫిల్లింగ్ చేసి కాంక్రీటు వేయుట 4) దేవస్థాన జూనియర్ కాలేజీ నందు టాయిలెట్స్ ఏర్పాటు చేయు పనులు 5) శ్రీ స్వామి వారి దేవస్థానమునకు అవసరమగు Sign Boards, poly Vinyl Stickers, హోర్డింగ్స్ మరియు పెయింటింగ్ పనులు చేయుటకు 6) ఆహ్వాన పత్రికలు, వాల్ పోస్టర్లు, పాంప్లెట్స్ (Brochures) ప్రింటింగ్ చేయుటకు ఒక సంవత్సరము కాలపరిమితికి.

మిగిలిన వివరముల కొరకు http://www.tender.apeprocurement.gov.in/లో చూడవచ్చును. వివరముల కొరకు Phone No: 9390065888, 8374445065 & 9951997666 లను సంప్రదించవలెను.

అడిషనల్ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) చూడండి) **భౌతికంగా స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

Ref : Loan Account No.RAJA4TF1903290009

[illegible]

తేది : 04.03.2024 సం/- అధీకృత అధికారి
స్థలం : రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రికవరీ అధికారి వారి కార్యాలయము-2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక సేవల యొక్క విభాగము
ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
ఫోన్ నెం : 0891-2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

అమ్మకం ప్రకటన-కమ్-ఇ-వేలం అమ్మకం ప్రకటన
(ఆదాయము పన్ను శాఖ చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ 52(2) చూడండి)

RP/297/2018 in OA/640/2016

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి గారిచే బ్యాంక్‌లకు చెల్లించవలసిన బకాయిలు మరియు ఆర్థిక సంస్థలు చట్టం, 1993 నందలి సెక్షన్ 19(22) క్రింద, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యారావుపేట బ్రాంచ్, కాకినాడ వర్సెస్ మెస్సర్స్ రాధ దేవి ఇండస్ట్రీస్ & ఇతరులు మధ్యన గల O.A.No.640/2016 ద్వారా తేది.16.11.2018 న రికవరీ సర్టిఫికేట్ జారీ చేయబడినది మరియు సదరు ఆదేశములు అమలు చేయుటకు పంపడమైనది.

2. ఈ దిగువ వివరముగా చెప్పబడిన సర్టిఫికేట్ ఋణగ్రహీతల నుండి R.P.No.297/2018 నందు ఆదేశముల ప్రకారం రూ.7,76,39,775/- (అక్షరాల ఏడు కోట్ల డెబ్బై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) తిరిగి వసూలు చేసుకొనుటకు ప్రారంభించిన చర్యలు ప్రకారం రికవరీ సర్టిఫికేట్ నందు వివరముగా చెప్పబడిన వడ్డీ, కాస్ట్స్, మొ॥వి కూడా వసూలు చేయబడును.

(సిడి 1) మెస్సర్స్ రాధ దేవి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ బోసుకొండ రాధ కృష్ణ, తండ్రి. గోపాల కృష్ణ, ప్లాట్ నెం.97, ఐడిఎ, ఎపిఐఐసి, ఎడిబి రోడ్డు, పెద్దాపురం, కాకినాడ.
(సిడి 2) శ్రీ బోసుకొండ రాధ కృష్ణ, తండ్రి. గోపాల కృష్ణ, తండ్రి. గోపాల కృష్ణ, కృష్ణ కుటీర్, డోర్ నెం.8-24-7/1, సుబ్బారావు వీధి, గాంధీనగర్, కాకినాడ.
(సిడి 3) శ్రీ బోసుకొండ నరేంద్ర కృష్ణ, తండ్రి. గోపాల కృష్ణ, కృష్ణ కుటీర్, డోర్ నెం.8-24-7/1, సుబ్బారావు వీధి, గాంధీనగర్, కాకినాడ.
(సిడి 4) శ్రీమతి బోసుకొండ చిన్న దేవి, భర్త. రాధా కృష్ణ, కృష్ణ కుటీర్, డోర్ నెం.8-24-7/1, సుబ్బారావు వీధి, గాంధీనగర్, కాకినాడ.
(సిడి 5) శ్రీమతి బోసుకొండ వెంకట శ్రీ లక్ష్మీ దీపిక, కృష్ణ కుటీర్, డోర్ నెం.8-24-7/1, సుబ్బారావు వీధి, గాంధీనగర్, కాకినాడ.

3. తేది.06.12.2023 నాటికి రూ.13,04,13,814/- (తేది.06.12.2023 నాటి వరకు మాత్రమే వడ్డీ లెక్కించబడినది) + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఖర్చులు, బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు చేయు / చేయబడు అన్ని ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది..

4. కావున ఇందుమూలముగా ఈ దిగువ సంతకందారుడు రికవరీ సర్టిఫికేట్ ప్రకారం ఈ దిగువ వివరముగా చెప్పిన ఋణగ్రహీతల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం" జరుపగలమని ఆదేశించినారు. ఈ దిగువ చెప్పిన ప్రతి ఐటమ్ / షెడ్యూల్ ఆస్తికి ఎదురుగా వేలం తేదీలు, బిడ్ ప్రతులు సమర్పించు చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు జమ, బిడ్ పెంపుదల మొత్తము మరియు వేలం సమయం వివరములు చెప్పబడినవి.

బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది.12.04.2024 (సా॥ 4.00 గం॥ల వరకు) ఇ-వేలం తేది.16.04.2024

షెడ్యూల్ మరియు ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం & ప్లాట్ నెం.	రిజర్వు ధర (రూ.లలో)	జమచేయవలసిన ధరావత్తు (రూ.లలో)	బిడ్ పెంపుదల మొత్తం రూ.లలో	ఇ-వేలం సమయం
షెడ్యూల్-'బి'	ఎకరా 5.23 సెంట్లు లేదా 25,313.2 చ॥గ॥లు	రూ. 7,65,00,000/-	రూ. 76,50,000/-	రూ. 1,00,000/-	ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

* వేలం సమయం - అపరిమిత 5 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్నచో ఇ-వేలం సమయం ప్రతీసారి 5 ని॥లు పొడిగించబడును.

5. సర్వీస్ ప్రొవైడరు యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" నందు పాల్గొనవలసినదిగా కొనుగోలుదారులను ఆహ్వానించుచున్నారు. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరములు : మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., సంప్రదించు వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com.

6. కాగోరు కొనుగోలుదారులు / బిడ్డర్లు తమ బిడ్ ప్రతులను సమర్పించుటకు మరియు ఇ-వేలం ద్వారా అమ్మకం విధానములు, ఆన్‌లైన్ సమోదు, యూజర్ ఐ.డి, పాస్‌వర్డ్, ఆన్‌లైన్ శిక్షణ పద్ధతులు లేదా ఏ సహాయము కొరకు సర్వీస్ ప్రొవైడరును సంప్రదించవలసి ఉంటుంది. మా వెబ్‌సైట్ https://www.bankeauctions.com దర్శించటం ద్వారా ఇ-వేలం అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలిసికొనవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

7. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు తమ ధరావత్తు మొత్తము RTGS/NEFT/నిధులు బదిలీ ఇ-వేలం కలెక్షన్ ఖాతా సంఖ్య 562090200000033, ఖాతా యొక్క పేరు : బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్మీడియర్ అకౌంట్, బ్యాంక్ & బ్రాంచ్ : బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యారావుపేట బ్రాంచ్, IFSC Code BKID0005620 వారి ఖాతాలో జమచేయవలెను మరియు ఆన్‌లైన్ బిడ్ ప్రతులు సంబంధిత వివరములు అనగా ధరావత్తు జమచేసిన ధృవీకరణ, ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, చిరునామా & గుర్తింపు ధృవీకరణలతో పై టేబుల్ నందు చెప్పబడిన చివరి తేదీన కానీ లేదా ముందుగా సమర్పించవలెను మరియు బిడ్ ప్రతులు పూర్తిగా నింపబడి పై డాక్యుమెంట్లు స్వీయ ధృవీకరణలతో పాటుగా రిజిష్టర్ పోస్ట్ / స్పీడ్ పోస్ట్ / కొరియర్ ద్వారా ఈ దిగువ సంతకందారునకు తేది.15.04.2024 సాయంత్రం 4.00 గం॥లలోగా లేదా ముందుగా చేరునట్లుగా పంపవలెను. తపాలా ఆలస్యములు అంగీకరించబడవు. ప్రతీ ఆస్తికి ఎదురుగా గల ఐటమ్ నెం నందు చెప్పబడిన ధరావత్తు సొమ్ము జమచేసిన ధృవీకరణతో పాటుగా విడివిడిగా బిడ్ ప్రతులను సమర్పించవలెను. ప్రతీ ఆస్తికి ఎదురుగా గల ఐటమ్ నెం నందు చెప్పబడిన ధరావత్తు సొమ్ము జమచేసిన ధృవీకరణతో పాటుగా విడివిడిగా బిడ్ ప్రతులను సమర్పించవలెను.

8. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు పూర్తి నియమములు, నిబంధనలు, సందేహములు, సహాయము, షెడ్యూల్ ఆస్తుల తనిఖీ, ఆస్తి దస్తావేజులు మరియు ప్రస్తుత తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్స్ తనిఖీ చేసికొనుటకు దయచేసి శ్రీ కె వి సురేంద్రనాథ్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, (మొబైల్ నెం.78453 21303, ల్యాండ్ లైన్ నెం.0884-2358678) ఇ-మెయిల్ : MCB.kakinada@bankofindia.co.in సంప్రదించవలసినదిగా కోరడమైనది. వేలంనకు ఉంచిన ఆస్తి తనిఖీ చేసికొని తమంతట తామే సంతృప్తి చెందినట్లుగా భావించడమైనది. బ్యాంక్ యొక్క ప్రధాన అధికారి/అధీకృత అధికారి ఆస్తి బదిలీ మరియు సంబంధిత హక్కు దస్తావేజులు విజేత బిడ్డరు పేరుపై బదిలీ చేయుదురు. ఈ దిగువ సంతకందారునిచే అమ్మకం ధృవీకరించబడును.

అస్తుల యొక్క పూర్తి వివరములు
షెడ్యూల్ - 'బి'
(మెస్సర్స్ రాధ దేవి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ బోసుకొండ రాధాకృష్ణ గారి పేరున గల దస్తావేజు నెం.327/1999, తేది.31.03.1999, ఎమ్‌ఓడీ దస్తావేజు నెం.2626/2013, తేది.21.10.2013 పెద్దాపురం ప్రకారం)

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ యొక్క పరిధిలోని పెద్దాపురం మండలం మున్సిపాలిటీ, రాయభూపాలపట్నం గ్రామం యొక్క లెటర్ తేది.03/02/2017 ఆఫ్ ఎపిఐఐసి ప్రకారం కొత్త ప్లాట్ నెం.97, సవరించిన ప్లాట్ నెం.24 (పాత ప్లాట్ నెం.20), సర్వే నెం.410/1ఎ ప్రకారం ఎకరా 5.23 సెంట్లు లేదా 25,313.2 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.23 లోని స్థలం / ఎపిఐఐసి భూమి (ప్రస్తుతం ఎస్ఆర్ఎమ్‌టీ లి.,), దక్షిణం : ఎపిఐఐసి / రోడ్డు, పడమర : ఎపిఐఐసి భూమి నందు ప్లాట్ నెం.25 లోని స్థలం, ఉత్తరం : ప్రైవేట్ భూమి. దస్తావేజు మరియు స్థలం ప్రకారం కొలతలు : తూర్పు : 204.00 మీ॥లు, దక్షిణం : 120.00 మీ॥లు, పడమర : 151.60 మీ॥లు, ఉత్తరం : 129.50 మీ॥లు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.01 మార్చి, 2024 న జారీచేయబడినది)

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
Wanted Senior Accountants with exp. in Tally & GST Filings to work in a reputed Hospital at RAJAHMUNDRY and TUNI
Contact : 97041 51534, 99596 31111

ADITYA Thaksh A HOLISTIC SCHOOL
A UNIT OF ADITYA EDUCATIONAL INSTITUTIONS
THE WAIT IS ALL OVER FOR THE BEST SCHOOL IN THE CITY
We are very ecstatic to announce the launch of NEW CBSE SCHOOL from the Academic Year 2024-25 at the "Cultural Capital of Andhra Pradesh"
RAJAMAHENDRAVARAM
It's time to create a better future for yourself by joining ADITYA
WE ARE LOOKING FOR
Librarian · PET (Physical Education Trainer) · Board Clerk (Should be proficient in handling CBSE work)
TRAINERS IN
Swimming · Skating · Dance (Western) · Music Instrumental (Piano & Guitar) · Art & Craft
SALARY NO BAR FOR DESERVING CANDIDATES
Contact: 79933 94666, 91335 76664
WALK-IN-INTERVIEW
Dates & Time: 9th & 10th March, 2024 from 9AM to 5 PM
Venue: ADITYA DEGREE COLLEGE NEAR RTC COMPLEX, RAJAMAHENDRAVARAM

సాక్షి క్లాసిఫైడ్స్

Education
Wanted to successful pass Degree and PG in Distance Mode. Contact: 9642656449, 9703116054 [G-801052]

Real Estate
LAND FOR SALE
రాజమండ్రి ఎయిర్‌పోర్టు దగ్గర లే-అవుట్ లో 100 గజములు సైట్లు గజం రూ.3200/-లకే అమ్మకం. సంప్రదించండి. 9515382999 [C-1242740]

PLOT FOR SALE
కేవలం 7.5 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజి. చేయబడును. మీ పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం. ✆ 96031 84207, 96661 66407 [B-2507]

Services
బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6356]

GOLD FINANCE
బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338 [G-824357]

ASTROLOGY
ఓం శక్తి జ్యోతిష్యాలయం: వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం, చదువు, ప్రేమ, పెళ్లి, సంతానం, విదేశీయానం, రాజకీయం, ధనం ఇంకా ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో శాశ్వత పరిష్కారం. వశీకరణ స్పెషలిస్ట్ గురూజీ: దుర్గాప్రసాద్ రాజు - 9849957621 [W-1200997]

Wanted
కాకినాడ మాడ్యులర్ కిచెన్ మరియు ఇంటీరియర్ డిజైనింగ్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ : 93464 19999 [R-1151710]
పిఠాపురం/కాకినాడ/రాజమండ్రిలోసిమెంట్ రోడ్లతో ఉన్న వెంచర్‌లో ప్లాట్స్ సేల్ చేయుటకు అనుభవం కలిగిన రియల్ ఎస్టేట్ వారు కావలెను. వెంటనే కాల్ చేయండి 92991 08109 [R-6455]
రాజమండ్రిలో గల ప్రముఖ ఫర్నిచర్ సంస్థ నందు అకౌంటెంట్ గా వర్క్ చేయుటకు 2 సం॥ Tally యందు అనుభవం గల F/M కావలెను. పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్. మంచి జీతం ఇవ్వబడును. కాంటాక్ట్: 99481 35554, 99481 35553 [P-779475]
హైదరాబాద్ పటవలలో పని చేయుటకు Tele-Callers, Computer Operators కావలెను. జీతం: 10K-15K. ఫోన్ నెంబర్ : 7382456539 [HA-09713]
ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 9059663584. [M-1233868]
ASM/DM/TL/Cashier/Sales Man Job Openings in a Retail Store at Centro Rajahmundry, Danavaipet. Ph: 8686683088, 7993527535 [H-787948]
కన్సల్టెన్సీ కాదు VIP ఇండ్లలో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్ 8317512135. [HA-1298]
మీరు ఉన్నచోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్‌టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్ : 99595 43389 [V- 823751]
మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694. [M-1167540]
రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ + జీ: 15-18 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 62812 08567, 92814 52827 [B-1239898]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.